తురువగల్లు కొండల్లో చిరుత సంచారం

ఆస్పరి: మండలంలోని తురువగల్లు కొండల్లో చిరుత సంచరిస్తుండడంతో గ్రామస్తులు భయాందోళనలు చెందుతున్నారు. గ్రామానికి చెందిన నల్లన్న గొర్రెల మందను పొలంలో నిలిపిఉంచారు. మంగళవారం రాత్రి గుంపులోని గొర్రె పిల్లను చిరుత నోట కరచుకుని లాక్కెళ్లి చంపి తినేసింది. బుధవారం ఉదయం సమీపంలోని పొలంలో చిరుత సగం తినేసిన స్థితిలో పడి నున్న గొర్రె పిల్ల కళేబరం చూసి నల్లన్న ఆందోళనకు గురయ్యారు. విషయం గ్రామంలో తెలియడంతో పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు, గొర్రెలు, పశువుల కాపరులు భయపడుతున్నారు. చిరుతను బంధించి మరో ప్రాంతానికి తరలించాలని కోరుతున్నారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేద్దాం

గోనెగండ్ల: బడుగు, బలహీన వర్గాల వారిని ఆత్మీయంగా పలకరించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 22న ఎమ్మిగనూరు పట్టణంలో జరుగనుందని, యాత్రను విజయవంతం చేద్దామని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొరబాబునాయుడు పిలుపునిచ్చారు. బుధవారం గోనెగండ్లలో వారు మాట్లాడుతూ.. ఆయా వర్గాలకు ప్రభుత్వం చేసిన మేలు ను వివరించేందుకు సామాజిక సాధికార యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

తుగ్గలి: గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసి సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా రామాపురం సర్పంచ్ లడ్డు కమాల్‌బాషా, సహాయ కార్యదర్శిగా హుసేన్‌బాషా, బీసీ సెల్ కార్యదర్శిగా నియమితులైన గంగాధర బుధవారం పత్తికొండలో ఎమ్మెల్యే శ్రీదేవిని కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబులేసు, గోవిందరాజు,బద్రి, జొన్నగిరి రఘు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టం రద్దుచేయాలి

పత్తికొండటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ప్రవేశపెట్టిన భూహక్కుల చట్టం (ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023) ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, ఆ చట్టాన్ని రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం (సీపీఐ) రాష్ట్ర అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, సురేశ్‌కుమార్, మైరాముడు డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు వినతిపత్రాలు అందజేశారు.

అభివృద్ధికి చిరునామా వైఎస్సార్‌సీపీ

- వెల్దుర్తిలో సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి భవనం, వెల్దుర్తి టు రామళ్లకోట డబుల్ రోడ్డు, బ్రిడ్జిని ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి
- జనాలతో కిక్కిరిసిన భారీ బహిరంగ సభ



వెల్దుర్తిలో ప్రారంభమైన 30 పడకల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి



వెల్దుర్తి టు రామళ్లకోట డబుల్ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన, ఎమ్మెల్యే శ్రీదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి తదితరులు



వెల్దుర్తిలో బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి(కృష్ణగిరి): అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో కరోనా లాంటి ప్రతిబంధకాలు ఎదురైనా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామ గ్రామాన అభివృద్ధి, సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం వారు వెల్దుర్తి మండల కేంద్రంలో నాబార్డు నిధులతో ఏపీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో రూ.5.77 కోట్లతో నిర్మించిన అధునాతన 30 పడకల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి భవనం, వెల్దుర్తి నుంచి రామళ్లకోట వరకు 10 కి.మీల మేర ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.12 కోట్లతో పూర్తి చేసిన డబుల్ రోడ్డు, వెల్దుర్తి వంకపై వెడల్పు చేసిన బ్రిడ్జిని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మేయర్ బీవై రామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డితో కలిసి ప్రారంభించారు. నూతన ఆసుపత్రి భవనంలో అందే సేవలను తెలుసుకున్నారు. డబుల్ రోడ్డును పరిశీలించారు. అనంతరం స్థానిక పాతబస్టాండులో వైఎస్సార్‌సీపీ మండలా ధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. దాదాపు 3 వేల మంది మహిళలు, రైతులు, ప్రజలతో సభ కిక్కిరిసింది. సభలో మంత్రి, ఎమ్మెల్యే, మేయర్ తదితరులు మాట్లాడారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, మండలాధ్యక్షులు బొమ్మన రవిరెడ్డి, కంగాటి వెంకట్రామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మీట్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ శైలజ, ఎంపీటీసీలు మద్దమ్మ, చిట్టెమ్మ, బొమ్మన పెద్దిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు. ప్రారంభోత్సవాలలో వైద్య విధాన పరిషత్ కర్నూలు, నంద్యాల జిల్లాల డీసీహెచ్ డాక్టర్ మాధవి, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ రమేశ్‌రెడ్డి, ఈఈ శివకుమార్, డీఈ కరీముల్లా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బాలచంద్రారెడ్డి, ఆర్అండ్‌బీ జిల్లా ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేశ్‌బాబు, డీఈ విజయభారతి, ఏఈలు రుక్మిణి, మునిస్వామి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించదా?

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా. అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నించే వారు తనను సంప్రదిస్తే ఏం చేశామో చూపిస్తాం. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే చంద్రబాబును ప్రజలు ఇంటికి పరిమితం చేశారు. ఇప్పుడు మళ్లీ ష్యూరిటీ, గ్యారెంటీలంటూ తిరిగితే నమ్మే స్థితిలో ప్రజలు లేరు. గత పాలకుల విస్మరించిన పత్తికొండలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చెరువులు నింపడం, రోడ్లు వేయించడం, నీటి సమస్య తీర్చడం, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి చేపట్టడం అభినందనీయం. **– ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**

టీడీపీ నాయకుల కడుపు మండిపోతోంది

సీఎం వైఎస్ జగనన్న సారథ్యంలో ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్ష టీడీపీ నాయకుల కళ్లు, కడుపు మండిపోతోంది. ఓర్చుకోలేక పచ్చ పత్రికల ద్వారా విషప్రచారానికి పూనుకున్నారు. గత ఎన్నికల సమయంలో జగనన్న మొదటగా అభ్యర్థులను ప్రకటించిన స్థానాలు డోన్, పత్తికొండలో మంత్రి, ఎమ్మెల్యే అభివృద్ధికి అర్థం చెప్పి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం ఆనందదాయకం. **– వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మేయర్ బీవై రామయ్య**

ప్రజాసేవ సంతృప్తినిస్తోంది

నియోజకవర్గంలో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంపై ఎమ్మెల్యేగా గర్వపడుతున్నా. వెల్దుర్తికి తాగునీరు, అధునాతన ఆసుపత్రి, గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లు, వెల్దుర్తి టు రామళ్లకోట డబుల్ రోడ్డు, చెరువులకు నీరు నింపడం, టామాట జ్యూస్ ఫ్యాక్టరీ, రహదారి వెడల్పు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం పూర్తి చేయడం ఎంతో సంతృప్తినిస్తోంది. **–ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**

నవరత్నాలతో పేదల అభ్యున్నతి



హెచ్‌బీఎస్ కాలనీలో లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎర్రకోట జగన్

ఎమ్మిగనూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని 21వ వార్డు పరిధిలోని హెచ్‌బీఎస్ కాలనీలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నేడు ప్రతి కుటుంబం జగనన్న ప్రభుత్వాన్నే మళ్లీ కోరుకుంటున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టి ఓట్లు అడిగేందుకు వస్తున్న టీడీపీని నమ్మకుండా సంక్షేమ ప్రభుత్వానికే మద్దతు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీకి అఖండ విజయం అందించాలని ప్రజలను విన్నవించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, వార్డు ఇన్‌చార్జ్ మురహరి రాజశేఖర్, సయ్యద్ చాంద్, నాయకులు రియాజ్‌అహమ్మద్, బుట్టారంగయ్య, యుకె రాజశేఖర్, షబ్బీర్‌అహమ్మద్, సునీల్‌కుమార్, నీలకంఠ, వాహిద్, ఇషాక్, కేశవరెడ్డి, కామర్తి నాగేషప్ప అమాన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

గోనెగండ్ల: వైఎస్సార్‌సీపీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ యూత్ అధ్యక్షుడు బందెనవాజ్ పేర్కొన్నారు. ఆయన బుధవారం గద్వాలగేరి, ఎస్సీ కాలనీ, దనుగొండ, మక్క మసీదు తదితర కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు సచివాలయ ఉద్యోగులతో కలిసి అంచనాలు రూపొందించారు. ఈ సందర్భంగా బందెనవాజ్ మాట్లాడుతూ ఇటీవల గోనెగండ్లలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభు త్వం సచివాలయాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతోరోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చికెన్ రాజా, పద్మనాభం, మాబువలి, నదిమూల్లా, మహమ్మద్, రహిమాన్, సత్తర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

తుగ్గలి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి రామగిడ్డయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రోగుల పట్టిక, టీకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి మందుల స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సిబ్బందికి పలు సూచలను చేశారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి



కరివేములలో ఆరెంజ్ తోటను పరిశీలిస్తున్న పీడీ అమరనాథ్ రెడ్డి

దేవనకొండ: బతుకుదెరువు కోసం గ్రామాన్ని విడిచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేదని,జాబ్‌కార్డు ఉన్న వారందరికీ ప్రభుత్వం 150 రోజులు పనిదినాలు కల్పిస్తుందని డ్వామా పీడీ అమరనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని కరివేముల, వెలమకూరు గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనులను, పండ్ల తోటల సాగును పరిశీలించారు. పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందని వివరించారు. పండ్ల తోట పెంపకం ద్వారా నికర ఆదాయం ఉంటుందన్నారు. ఉపాధి పనుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీడీ పద్మావతి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ క్రిష్ణమూర్తి వెంట ఉన్నారు.

సమస్యలపై వినతి



ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఆర్థిక బకాయిలను మంజూరు చేసేలా కృషి చేయాలని యుటీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు నరసింహులు, యల్లప్ప, దావీదు, దేవపాల్ విజయ్‌కుమార్, కౌలన్న, అల్లబకాష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.